## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋుషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే  రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్ఠాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

In side cover page

మహాపూర్ణాహుతి పుస్తకమాల -14

# ఆదిశక్తి గాయత్రీ - సమర్థ సాధన

హిందీ మూలరచన :
వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ
**పండిత శ్రీరామశర్మఆచార్య**
అనువాదము :
**డి.వి.ఆర్. మూర్తి, చీరాల.**

ముద్రణ
**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,
హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆదిశక్తి గాయత్రీ సమర్థసాధన | 1 |
| 2. | గాయత్రీ - సావిత్రి ఉద్భవం | 4 |
| 3. | త్రిపదా గాయత్రీ - మూడు ధారల సంగమం | 6 |
| 4. | శబ్దశక్తి ద్వారా శక్తి కేంద్రాల ఉద్దీపనం (ప్రేరణ) | 8 |
| 5. | శరీరంలోని విభిన్న దేవశక్తుల జాగరణ | 9 |
| 6. | యజ్ఞోపవీతం రూపంలో గాయత్రీ అవధారణ | 12 |
| 7. | తొమ్మిది గుణాల అభివృద్ధియే గాయత్రీ సిద్ధి | 16 |
| 8. | గాయత్రీ తత్వదర్శనం - భౌతిక ప్రయోజనాలు | 18 |
| 9. | ఇరవై నాలుగు అక్షరాల శక్తి పుంజం | 21 |
| 10. | శిఖా - సూత్రం : గాయత్రీ అందరికోసం | 24 |
| 11. | యజ్ఞము - గాయత్రి పరస్పర పూరకాలు | 28 |
| 12. | ఒక ఆధ్యాత్మిక ప్రయోగం | 31 |
| 13. | ఆత్మ శోధన సాధనకు అనివార్యం | 35 |
| 14. | ఉపాసనా విధానం - తత్వదర్శనం | 38 |
| 15. | యుగతీర్థంలో సాధన - విశేష మహత్యం | 41 |
| 16. | సంస్కారాల సులభ వ్యవస్థ | 44 |


## సంక్షిప్త సారం

ఇరవై నాలుగు అక్షరాల గాయత్రీ మహామంత్రం భారతీయ సంస్కృతికి నాభికేంద్రంగా చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తిలేదు. ఇది ప్రపంచానికి అన్నిటికంటే చిన్నదైన ఒక సమగ్ర ధర్మశాస్త్రం. ఒకప్పుడు భారతదేశం జగద్గురు – చక్రవర్తి స్థానంలో ఉందీ అంటే దాని వెనుక ఈ మంత్రం ప్రధాన భూమికను పోషించింది. గాయత్రీ మంత్రాన్ని హృదయంగమం చేసుకొని జీవన చర్యలో ప్రవేశ పెట్టుకోగలిగితే జీవితం నిరంతరం సంస్కరించబడుతూ ఉంటుంది. అలాంటి ఉత్కృష్టతను అందించే తత్వజ్ఞానం గాయత్రీ మంత్రంలో ఉంది.

గాయత్రీ త్రిపద. ఉత్పత్తి ఒకటే అయినా దానిలో మూడు దిశాధారలు కలిసి ఉంటాయి.

1) సవితా యొక్క భర్గ – తేజస్సు యొక్క వరణం, సంస్కరించబడిన ప్రతిభ – శౌర్యం మరియు సాహసం

2) దేవత్వ వరణం– దేవ వ్యక్తిత్వము జోడింపబడే గౌరవాన్ని, మహత్యాన్ని అంతరాళాల్లో ధారణ చేయడం.

3) మన ఒక్కరిలోనేకాక, అందరిలో, సమాజంలో మరియు ప్రపంచంలో సద్బుద్ధి ప్రేరణ ఉదయించడం.

గాయత్రీ పూజ – ఉపాసన మరియు జీవన– సాధనను నిజమైన

భావనతో చేస్తే దాని రిద్దులు – సిద్ధులు స్వర్గం ముక్తి రూపంలో నిరంతరం సాధకుని అంతరాళాల్లో ఉదయిస్తూ ఉంటాయి. అలాంటిసాధకుడు ఎక్కడున్నా తన విశిష్ట శక్తితో స్వర్గీయ వాతావరణాన్ని సృష్టిస్తాడు. శిఖాసూత్రం ఏ విధంగా గాయత్రీలో అవిచ్ఛిన్న సంబంధం కలిగి ఉన్నాయో అదే విధంగా యజ్ఞం గాయత్రికి పూరకం. ఈ రెండే సంస్కృతికి ఆధారశిలలు. అపౌరుషేయ స్థాయిలో అవతరించిన గాయత్రీ మంత్రం నూతన సృష్టి నిర్మాణంలో శక్తికలిగియున్నది. దాని సామూహిక – జప–ఉచ్చారణ – ప్రధాన ప్రయోగం ఒక యుగసంధి మహాపురశ్చరణ రూపంలో ఈయుగంలో సంభవమైంది. గాయత్రీ పరివార్ నిర్వహిస్తున్న ఈ మహాపురుషార్ధ పూర్ణాహుతి 2000 – 2001 లో జరిగింది. విశిష్ట ఉపాసన కోసం అందరినీ యుగతీర్ధం, శాంతికుంజ్ ఆహ్వానిస్తున్నది.

**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు    3 సం॥లకు : రూ 250/-లు
10సం॥లకు : రూ. 750/-లు    ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్–500018.

ఫోన్స్ : 040–23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



## 1. ఆదిశక్తి గాయత్రీ సమర్ధసాధన

భారతీయ సంస్కృతి యొక్క అత్యంత విలువైన సూత్రాలు, ప్రతిపాదనలు మరియు ఉపదేశాల – సారతత్వాన్ని అన్వేషించాలని అనుకునేవారు. 24 అక్షరాల గాయత్రీ మహామంత్రాన్ని మంధన చేయవచ్చు. భారతీయ సంస్కృతి ఇతిహాసాన్ని అన్వేషిస్తే ప్రాచీనకాలం నుండి ఈ సముద్ర మంధనంలో ఎంత విలువైన రత్నాలు వెలువడ్డాయో మరియు భారతభూమిని 'స్వర్గాదపి గరీయసి' గా తయారు చేయడానికి ఆ మంధనం నుండి వెలువడ్డ నవనీతాలు ఎంతగొప్ప భూమికను నిర్వహించాయో తెలుస్తుంది. మనిషిలో దేవత్వ ఉదయం అనేది కనీసం భరతభూమి కమలపుష్పమే అని చెప్పవచ్చు. అది ఫలించినపుడు ఆ అమరఫలం ఈ భరతభూమిని 'స్వర్గాదపి గరీయసి' గా తయారు చేయడంలో సమర్థురాలయింది.

భరతభూమిని జగద్గురు, చక్రవర్తి, వ్యవస్థాపకశక్తి మరియు దివ్యసంపదల మూలకేంద్రం అంటారు. విశ్వం అంతటా ఈదేశ వరాలు అనేక రూపాలలో విస్తరించాయి. సంపద, నాగరికత, సంస్కారాల ప్రగతి ఈదేశంలోనే జరిగిందనీ ప్రపంచానికి అనేక ప్రత్యేకతలను, శక్తులను ఈదేశమే అందించిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

భారతీయ సంస్కృతి తత్వదర్శనాన్ని గాయత్రీ మహామంత్రంలో 24 అక్షరాల వ్యాఖ్య – వివేచనతో సహజంగానే వెదికి పట్టుకోవచ్చు. గాయత్రీ గీత, గాయత్రీ స్మృతి, గాయత్రీ సంహిత, గాయత్రీ రామాయణం, గాయత్రీ లహరి మొదలైన రచనలను తవ్వితే దట్టైన బూడిద పొరల వెనుక అదృశ్య – అవిజ్ఞాత స్థితిలో బంధింపబడి ఉన్న ఆ నిప్పురవ్వల మధ్య భాగం బయటపడుతుంది.

మహనీయమైన వ్యక్తిత్వాలే సంసారంలోని అగణిత విశేషతలు, సంపదలు మరియు శక్తులకు మూలకారణమని చెప్పవలసిన పనిలేదు. ఆ వ్యక్తిత్వం ఉదయిస్తే మనిషి దేవత్వానికి అధిష్టత మరియు నరుడి నుండి నారాయణుడిగా మారడం సంభవిస్తుంది. ఈ గౌరవ – మర్యాదలు మానవత్వంలో ఏ విధంగా అవిచ్ఛిన్నంగా కలిసి ఉందీ, ఈ సారతత్వం గాయత్రీ మహామంత్రంలోని అక్షరాలను మహాసముద్రంగా భావించి అందులో మునిగి వెతికి, చూచి పొందవచ్చు.

కేవలం అక్షరాలను పఠించడం స్కూలు పిల్లలు మొదటి తరగతి నుండే చేయగలరు. వారిని విశేష శిక్షితులుగా చేయాలంటే వర్ణమాల, గణితం లాంటి ప్రాథమిక చరణాలతో ముందుకు సాగాలి. ఇదే విధంగా గాయత్రీ మంత్రంలో అవిచ్ఛిన్నంగా పెనవేసుకొని ఉన్న శక్తులను కేవలం కొన్ని అక్షరాలను స్మరించుకొని పఠించినంతమాత్రాన అందులో



వర్ణించిన ప్రత్యేకతలను పొందుతామని భావించరాదు. దానిలో సన్నిహితమై ఉన్న తత్వజ్ఞానం మీద కూడ లోతైన దృష్టిని నిలపాలి. ఇంతే కాదు, దానిని హృదయంగమం కూడా చేసుకోవాలి. మలినాన్ని తొలగించి వినయాన్ని అందించే విధంగా నవనీతాన్ని జీవన చర్యలో భాగంగా చేసుకోవాలి.

ప్రపంచంలో అనేక మత – సాంప్రదాయాలు ఉన్నాయి. వాటికి తమ తమ ధర్మశాస్త్రాలున్నాయి. వాటిలో మానవునికి ఉత్కృష్ట మార్గాన్ని సొంతం చేసుకునే ప్రోత్సాహం ఇవ్వబడింది. సమయానికి అనుగుణంగా ఉపదేశాలు ఇవ్వబడ్డాయి. భారతీయ ధర్మంలో కూడా వేదాలకు ప్రాముఖ్యత ఉన్నది. వేదాలు నాలుగు. గాయత్రీ మంత్ర మూడు చరణాలు, ఒక శీర్షాన్ని కలిపితే నాలుగు విభాగాలవుతాయి. ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క వేదం యొక్క సారతత్వం ఉన్నది. ఆకారం, వివేచన దృష్టిలో ఇతర ధర్మకావ్యాలతో పోలిస్తే వేదాలే భారీగా ఉంటాయి. వాటి సారతత్వం గాయత్రిలోని నాలుగు చరణాలలో ఉన్నది. **ఇందువలననే దీనిని ప్రపంచంలోని అన్నిటికంటే చిన్నదైన ధర్మశాస్త్రంగా చెప్పవచ్చు.** ఏనుగు పాద చిహ్నాలలో అన్ని ప్రాణుల పద చిహ్నాలు ఇమిడి పోతాయి. ఈ సూత్రం ఇక్కడ అన్ని విధాల వర్తిస్తుంది.

## 2. గాయత్రీ - సావిత్రి ఉద్భవం

పౌరాణిక కథా ప్రసంగాలలో సృష్టి ప్రారంభకాలంలో సర్వత్రా కేవలం జల సంపద మాత్రమే ఉన్నట్లు చర్చ వస్తుంది. దాని మధ్యలోనే విష్ణు భగవానుడు శయనించి ఉంటాడు. విష్ణు నాభినుండి కమలం ఉద్భవించింది. కమల పుష్పం మీద బ్రహ్మ అవతరించాడు. ఆయన ఏకాకి. కాబట్టి అసమంజసంగా నేను ఎందుకు సృష్టించబడ్డాను? ఏమి చేయను? ఏదైనా చేయాలంటే దానికి సాధనాలను ఎక్కడ నుండి సమకూర్చుకోవాలి? ఈ జిజ్ఞాసకు ఆకాశవాణి సమాధానం ఇచ్చింది - గాయత్రీ మాధ్యమంగా తపస్సు చెయ్యి, కావలసిన మార్గదర్శనం లోలోపలినుండే లభిస్తుంది. ఆయన అలాగే చేశాడు. ఆకాశవాణి నుండి వినబడుతున్న గాయత్రీ మంత్రాన్ని తపస్సులో సాధన చేయడం మొదలు పెట్టాడు.

పరిపూర్ణస్థితి లభించింది. గాయత్రి రెండు ఖండాలుగా తయారై దర్శనం, వరాల ధారా మార్గదర్శనం చేయడానికి దిగివచ్చింది. ఆరెండు భాగాలలో ఒకదానికి గాయత్రి, రెండవదానికి సావిత్రి అని పేరు పెట్టారు. గాయత్రీ అనగా తత్వజ్ఞానానికి సంబంధించిన భాగం. సావిత్రి అనగా భౌతిక ప్రయోజనాలలో అది ఏవిధంగా ఉపయోగపడేది ప్రకటించడం. జడ - సృష్టి, పదార్థ - రచన సావిత్రి శక్తి ద్వారాను, ఆలోచనలతో సంబంధం కలిగిన భావ సంవేదనలు,



శ్రద్ధ, ఆకాంక్షలు, క్రియాశీలత లాంటి శక్తుల ఉద్భవం గాయత్రి ద్వారా జరిగాయి. ఈ సంసారం జడ మరియు చేతన - ప్రకృతి మరియు పరబ్రహ్మల సమన్వయంతోనే దృష్టి గోచరమవుతూ, క్రియాన్వితమవుతున్నట్లు కనబడుతుంది.

గాయత్రీ దర్శనంలో సామూహిక సద్బుద్ధి ప్రాముఖ్యత లభించిందనేది ఈ కథన సారతత్వం. ఈ ఆధారాన్ని ఏ విధంగా సొంతంచేసుకుంటాడో మనిషి అదే విధంగా మేధావిగా, ప్రాణవంతుడుగా తయారవుతాడు. భౌతిక పదార్థాలను పరిష్కరించి సద్వినియోగం చేసుకనే భౌతిక విజ్ఞానం సావిత్రీ విద్యలోని ఒక భాగమే. రెండింటినీ కలిపితే సమగ్ర అభ్యుదయం సాధ్యపడుతుంది. పూర్ణత్వానికి రెండు చేతులు, రెండు కాళ్ళు అవసరం. రెండు ఊపిరితిత్తులు, రెండు మూత్రపిండాలు కూడా అవసరమే. బండి రెండు చక్రాల ఆధారంతోనే నడువగలుగుతుంది. కాబట్టి గాయత్రీ మహాశక్తి యొక్క సమగ్ర లాభాన్ని పొందాలంటే దాని రెండు విభాగాలను అర్థం చేసుకోవడం, సొంతం చేసుకోవడం అవసరం.

తత్వజ్ఞానం నమ్మకాలను, భావనలను ప్రభావితం చేస్తుంది. వీటి సమగ్ర స్వరూపమే చింతన, చరిత్ర, వ్యవహారం, గాయత్రీ తత్వజ్ఞానం ఈ స్థాయి ఉత్కృష్టత, ఆదర్శవాదం, నియమాలు, కర్తవ్య పరాయణత లాంటి మానవ గౌరవాన్ని అక్షుణ్ణంగా ఉంచగలిగే శ్రద్ధనే గాయత్రీ తత్వజ్ఞానం అని చెప్పాలి.

## 3. త్రిపదా గాయత్రీ - మూడు ధారల సంగమం

గాయత్రిని త్రిపద అంటారు. దీనిలో మూడు చరణాలున్నాయి. ఉత్పత్తి కేంద్రం ఒకటే అయినా మూడు దిశాధారలు దీనితో కలుస్తాయి.

1) మొదటి చరణం- **సవితా యొక్క భర్గ - తేజస్సు వరణ** అనగా జీవితంలో శక్తి మరియు కాంతుల, బాహుళ్యం. అవాంఛనీయతలతో ఆంతరికశక్తి ధీ. సంస్కరిత ప్రతిభ మరియు శౌర్య సాహసాలే దీనిపేరు. నైష్ఠిక గాయత్రీ సాధకులలో ప్రతిభ ఎంత తీక్షణంగా ఉండాలంటే అవినీతి ముందు శిరస్సు వంచకూడదు. పిరికి తనంతో రాజీ పడకూడదు.

2) రెండవ చరణం – **దైవత్య వరణం** అనగా శాలీనతను ఆచరిస్తూ ఉదారచేతగా ❀ ఉండడం. తీసుకోవడం కన్న ఇచ్చే ప్రవృత్తిని పోషించడం. ఆస్థాయి వ్యక్తిత్వంతో కలగలిపే గౌరవ మర్యాదలను అంతరాళాల్లో అవధారణ చేయడం. ఇదే 'దేవస్య ధమహి'.

3) మూడవ చరణం – **'ధియో యోనః ప్రచోదయాత్'** తనలోనే కాక, తన సమూహం, సమాజం మరియు సంసారంలో సద్బుద్ధి ప్రేరణ ఉదయించాలి. మేధస్సు, ప్రజ్ఞ, దూరదృష్టి, వివేకశీలత, నీర–క్షీర వివేకము.

ఇదే ఆధ్యాత్మిక త్రివేణి సంగమం, వీటిలో అవగాహన కలిగియుంటే మనిషి ఆశీస్సులతోకూడిన పుణ్యఫలానికి భాగస్వామి

---

❀ ఉదారచేతగా– చేతనత్వములో ఉదారత్వము నిండి వున్న వ్యక్తి



అవుతాడు. కాకి కోయిలగా, కొంగ హంసగా మారే ఉపమానాన్ని ఏ త్రివేణీసంగమ స్నానంతో పోల్చుతారో, అది వాస్తవానికి ఆదర్శవాద సాహసం, దేవత్వ పక్షానికి చెందిన వినయం మరియు ఆదర్శ వాదాలకు ప్రాముఖ్యతనిచ్చే మహాప్రజ్ఞ. గాయత్రీ తత్వజ్ఞానాన్ని అర్థంచేసుకుని, అంగీకరించే వారిలో ఈ మూడు ప్రత్యేకతలు ఉండడమే కాక వాటి పరిమాణం నిరంతరం పెరుగుతూ ఉండాలి. ఈ శ్రద్ధను స్వీకరించిన తరువాత స్వార్థం మరియు లోభం తో స్వలాభం కోసం అనుచిత లాభాలను పొందడం, అపరాధి లేదా ఆకతాయిగా పిలువబడే పతన పరాభవాలకు లోను కావడం ఉండదు.

నైతిక, బుద్ధిగత, సామాజిక, భౌతిక, ఆత్మిక, దార్శనిక మరియు వ్యావహారిక పోషణ మరియు ధ్వంసము మొదలైన అన్ని విషయాల మీద గాయత్రీ మంత్రం 24 అక్షరాలలో విస్తృత వివేచన ఉంది. ఆ అన్ని సత్యాలు, రహస్యాలు ఉద్ఘాటించబడ్డాయి. వీటి ఆధారంగా ఆపదలనుండి బయటపడి సుఖశాంతులనందించే సరళ మార్గాన్ని పొందవచ్చు. ఈ విషయంలో ఆసక్తి గలవారు అక్షరాల వాక్యాల వివేచనాత్మక ప్రతిపాదనలను ధ్యానపూర్వకంగా చదవాలి. ఈ చిన్న మాటల గుత్తిలో అతి మహత్వపూర్ణ ప్రగతిశీల తత్వాలు ఏవిధంగా దాగి ఉన్నాయో చూడగలగాలి. ఈ ఆధారంగా దీనిని ఈశ్వరీయ నిర్దేశంగా, శాస్త్రవచనంగా మరియు ఆప్తజన కథనంగా సొంతం చేసుకోవచ్చు. గాయత్రీ గురించి గీతావాక్యం–'గాయత్రీ ఛందసామహమ్'. 'ఛందస్సులలో స్వయంగా నేనే గాయత్రిని' అని కృష్ణ భగవానుడు చెప్పారు. విద్యా – విభూతి రూపంలో గాయత్రీ వ్యాఖ్య చేస్తూ విభూతియోగంలో ఆవిర్భవించాడు.

## 4. శబ్దశక్తి ద్వారా శక్తి కేంద్రాల ఉద్దీపనం (ప్రేరణ)

గాయత్రీ మంత్ర విలక్షణం ఏమిటంటే ఈ మంత్రాక్షరాలు కష్టాలను నివారించి, సమృద్ధ సౌకర్యాలను సహజంగానే పెంచేవిధంగా శరీర మరియు ముఖతంత్ర మర్మ కేంద్రాలను ప్రభావితం చేస్తాయి. టైపురైటర్‌లో ఒకచోట వత్తుతూ ఉండే మరోచోట అక్షరాలు ముద్రితమవుతుంటాయి. బాహ్యమనస్సుమీద, విభిన్న స్థానాలమీద పడే వత్తిడి మరియు కంఠంలోని విభిన్న స్థానాలమీద విభిన్న పదాల ఉచ్చారణ తన ప్రభావాన్ని చూపుతుంది. ఈస్థానాలమీద పడిన వత్తిడి సూక్ష్మ శరీరంలోని విభిన్న శక్తి కేంద్రాలను ఉద్విగ్నంగా ఉత్తేజపరుస్తాయి. యోగశాస్త్రాలలో షట్చక్రాలు, పంచకోశాలు, 24 గ్రంథాలు, ఉపత్యికలు మరియు సూక్ష్మ నాడులు విస్తృత వర్ణన ఉన్నది. వాటి స్థానాలు, స్వరూపాల ప్రతిఫలం మొదలైన వాటి వివేచన కూడా లభిస్తుంది. దానితో పాటు ఈశక్తి కేంద్రాలను జాగృతం చేసుకుంటే సాధకుడు ఆ ప్రత్యేకతలను, శక్తులను పొందుతాడు. వాటికి వేరు వేరు సామర్థ్యాలు, ప్రత్యేకతలు, ప్రతిక్రియలు ఉన్నాయి. గాయత్రీ మంత్రంలోని 24 అక్షరాలకు వీటిలో ఒక్కొక్క దానికి సంబంధం ఉన్నది. ఉచ్ఛారణ వలన నోరు, నాలుక, పెదవులు, కంఠం మొదలైన వాటిమీద వత్తిడి పడుతుంది. ఈ వత్తిడి వలన ఈ కేంద్రాలు తమతమ తారతమ్యానికి అనుగుణంగా వీణలోని తీగల లాగా మ్రోగుతాయి. సితార తీగల లాగా, వయొలిన్ గిటారులాగ, హార్మోనియంలాగ ఝంకృతమవుతాయి. ఒక స్వర లహరి ఉత్పన్నమవుతుంది. దాని ప్రభావంతో శరీరంలో ఉన్న దివ్య గ్రంథాలు జాగృతమై లోపలి విశిష్ట శక్తులు నిద్రలేచి ఫలిస్తున్నట్లు తెలుస్తుంది. సంపర్క సాధన ద్వారా మంత్రం టెలెక్స్ లాగా పనిచేస్తుంది. రేడియో లేదా దూరదర్శన్ ప్రసారం లాగా శక్తిధారలు అన్ని వైపులా ప్రసారం చేయబడతాయి. ఉపయోగించిన అక్షరాల శక్తి కేంద్రాలను కలిపే ఆ కేంద్రాలను ప్రత్యేకంగా స్పృశిస్తాయి.



## 5. శరీరంలోని విభిన్న దేవశక్తుల జాగరణ

విరాట్ బ్రహ్మ కల్పనలో – విశ్వ పురుషుని శరీరంతో ఎక్కడికక్కడ విభిన్న దేవతలు ఉంటారని చెప్పబడింది. గోమాత శరీరంలో విభిన్న దేవతలనివాస చిత్రాన్ని మనం చూస్తూ ఉంటాము. **మానవ శరీరం కూడా అలాంటి ఒక ఆత్మశక్తి దివ్యమందిరం.** అందులో విభిన్న స్థానాలలో విభిన్న దేవతలు ఉంటారని గుర్తించబడింది. ధార్మిక కర్మకాండలలో స్థాపన భావశక్తి ఆధారంగా జరుగుతుంది. న్యాసవిధానం ఈ ప్రయోజన సిద్ధికోసమే. సామాన్యంగా ఈ దేవతలంతా నిద్రావస్థలో ఉంటారు. అంత సులభంగా నిద్రలేవరు. వీరి జాగరణ కోసం అనేక సాధనలు, తపశ్చర్యలు చేయటం జరుగుతుంది. నిద్రిస్తున్న సింహం, నిద్రిస్తున్న పాము నిర్జీవంగా పడి ఉంటాయి. అవి జాగృతమైనపుడు తమ పరాక్రమాన్ని పూర్తిగా చూపిస్తాయి. ఈ ప్రక్రియ మంత్రసాధనలో కూడా జరుగుతుంది. ముఖ్యంగా గాయత్రీ ఉపాసనతో ఒక రకంగా మోడుబారిన వ్యక్తి జాగృతుడై, సజీవుడై, సశక్తుడై నిలబడతాడు. ఈవిధంగా ఆవిర్భవించిన ప్రత్యేకతను మంత్రప్రతిక్రియ లేదా మంత్రం ఫలించి సిద్ధించినట్లు చెప్పుకోవచ్చు.

గాయత్రీ మంత్ర 24 అక్షరాలలో సంబంధిత శక్తుల జాగరణశక్తి దాగి ఉంది. దానితోపాటు ప్రతి అక్షరము ఒక

సద్గుణం వైపు సంకేతాన్నిస్తుంది. ఆ సద్గుణంతో వ్యక్తి యొక్క వ్యక్తిత్వం ప్రతిరంగంలోను అత్యున్నత శిఖరాలవైపు పరుగులు తీస్తుంది. దానిశక్తి దానంతట అదే పనిచేయడం ప్రారంభిస్తుంది. ఏదైనా దేవీ - దేవత లేదా మంత్రారాధనతో ఆశించే విజయాలను సాధించడం సాధ్యమవుతుంది. వీటినే ఓజస్సు, తేజస్సు, వర్చస్సు అంటారు. ప్రథమ చరణంలో సూర్యుని లాంటి తేజస్సు, శక్తి మరియు గతిశీలత మనిషిలో ఉదయించాయంటే ఉన్నతికి చేరడం, కష్టాలతో పోరాడటం సాధ్యమవుతుంది. ఇదేవిధంగా రెండవ చరణంలో దేవత్వవరణ విషయం ఉన్నది. మనుషులలోనే పిశాచాలు, దేవతలు ఉంటారు. వినయం, మంచితనం, విశిష్టతలు మరియు సృజనాత్మకత దేవత్వ లక్షణాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. మూడవ చరణంలో సామూహిక సద్బుద్ధి అభివర్ణన నిర్దేశించబడింది. ఒక గడ్డిపోచతో తాడు తయారవ్వదు.ఒక చీపురు పుల్ల ఊడ్చేపని చేయలేదు. కనుక ఏకాకి ఆలోచనలకు పరిమితం కాకుండా సామూహికత, సామాజికతలకు ప్రాధాన్యతనివ్వాలి. సద్బుద్ధితో అందరినీ అలంకరింపజేయాలి. దుర్బుద్ధి, దుర్మార్గం వైపు, భ్రష్టత్వం వైపు ప్రేరేపిస్తుందని, అదే దుర్గతికి కారణమని మరచిపోకూడదు.

దర్శనం, ప్రక్రియ కలిస్తేనే పూర్ణత్వం సిద్ధిస్తుంది. గాయత్రీ మంత్ర ఉపాసనాత్మక కర్మకాండ కూడా ఫలప్రదమే.



ఎందుకంటే అక్షరాల ఉచ్ఛారణ లోపలి అన్ని రహస్యమయ శక్తులను ఉత్తేజపరుస్తుంది. అయితే స్వచ్ఛమైన, శుద్ధమైన, సంస్కరింపబడిన వ్యక్తిత్వం, ఉన్నతమైన గుణ, కర్మ, స్వభావాలు కలగలసినపుడే సాధన వలన సిద్ధులు లభించే సమగ్ర పరిస్థితులు ఏర్పడతాయనే విషయాన్ని మరువరాదు. అసహ్యంగా ఉండేవారు, వెనుకబడినవారు, మొరటువారు, దుర్మార్గులు, పూజా పారాయణ చేసినా వారికి ఎటువంటి ప్రతిఫలమూ లభించినట్లు కనబడదు. ఒంటరి ప్రయోజనాలు నిష్ఫలమైనపుడు, మొత్తం ఉపాసన మరియు ఆధ్యాత్మికత వ్యర్థమని చెబుతూ ఉంటారు. విద్యుత్తు తీగలు రెండు కలిస్తేనే విద్యుత్తు ప్రసరిస్తుంది లేకపోతే విభిన్న ప్రయోజనాలకోసం తయారైన పరికరాలన్నీ నిష్ప్రయోజనమవుతాయి.

కనుకనే ఉపాసనతో పాటు జీవన- సాధన మరియు లోక కల్యాణ ఆరాధన కూడా సంయుక్తంగా ఉండాలని నిర్దేశించబడింది. వ్యక్తిత్వాన్ని , ప్రతిభను సంస్కరించుకోవడానికి ఆతురతపడేవారి పూజాపారాయణలే ఫలిస్తాయి. దానితోపాటు సేవ - సాధన మరియు పుణ్యపరమార్ధమనే నీరు, ఎరువులు వేయడంలో కూడా ఉపేక్ష పనికిరాదు.

త్రిపదా గాయత్రిలో పదాల కూర్పు దృష్ట్యా మూడు చరణాలున్నట్లే ధర్మధారణ, సేవా సాధనల ఎరువులు, నీళ్లు కూడా ఆ వటవృక్షం ఫలించే స్థితికి చేరాలంటే సరియైన రీతిలో అలంకరించాలనే అనుశాసనం కూడా ఉన్నది.

## 6. యజ్ఞోపవీతం రూపంలో గాయత్రీ అవధారణ

మంత్ర దీక్ష రూపంలో గాయత్రీని అవధారణ చేసేటపుడు ఉపనయన సంస్కారం చేయించవలసిన అవసరం కూడా ఉన్నది. ఈ ప్రక్రియను ద్విజత్వాన్ని పొంది జీవితాన్ని సంస్కరించుకునే అవధారణ అనికూడా అంటారు. జంధ్యాన్ని భుజం మీద వేసుకోవడం అంటే జీవన చర్యను, కాయకళేబరాన్ని దేవమందిరం, గాయత్రీ దేవాలయంగా తయారుచేసుకోవడం అని భావించాలి. యజ్ఞోపవీతంలో తొమ్మిది పోగులుంటాయి. వీటిని మానవీయ విశిష్టతలను ఉదయింపజేసే తొమ్మిది సద్గుణాలు అనికూడా చెప్పవచ్చు. ఒక్కొక్క పోగు ఒక్కొక్క గుణాన్ని సూచిస్తుంది. ఎందుకంటే ఈ అవధారణతో పాటు అనేక శక్తులను, ప్రత్యేకతలను అందించి ఆ తొమ్మిది గుణాలను సమున్నతంగా తయారుచేసుకోవడానికి నిరంతరం ప్రయత్నం చేయాలి.

సౌరమండలంలో తొమ్మిది గ్రహాలున్నాయి. రత్నాల సంఖ్యను కూడా తొమ్మిదిగా చెప్పుకుంటాము. అంకెల వరుస కూడా తొమ్మిది వద్ద ఆగిపోతుంది. శరీరంలో తొమ్మిది ద్వారాలున్నాయి. ఈ విధంగా అనేక సద్గుణాలు, ధర్మలక్షణాలు లెక్కింపులో తొమ్మిదికి ప్రాముఖ్యత ఇవ్వబడింది. అవి ప్రక్కనే ఉంటే పురాతన కాలంలో అత్యంత ప్రతిష్ఠ కలిగిన 'తొమ్మిది లక్షల హారం' మనకు కూడా హస్తగతమవుతుంది. ఆ తొమ్మిది సద్గుణాలు ఈవిధంగా ఉన్నాయి.

**1) శ్రమశీలత –** సమయాన్ని, శ్రమను, మనోయోగాన్ని ఏదో ఒక అర్థత కలిగిన ప్రయోజనంలో నిరంతరం ఉపయోగిస్తూ ఉండాలి.



సోమరితనాన్ని, నిర్లక్ష్యాన్ని దగ్గరకు రానివ్వకూడదు. సమయంలో ఒక్క క్షణాన్ని కూడా వృధా చేయరాదు. నిరంతరం పనిలో నిమగ్నమై ఉండాలి.

**2) ఋజువర్తన (సభ్యత) –** వినయం, మంచితనం, సౌజన్యం ప్రతిక్షణం మనలో కనిపిస్తూ ఉండాలి. మనం నమ్రతగా ఉంటూ ఇతరుల ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలి. ఇతరుల నుండి మనం ఏమి ఆశిస్తామో మనం కూడా వారి పట్ల అదేవిధంగా వ్యవహరించాలి. సభ్యత, సంస్కారం, క్రమశిక్షణలను నిరంతరం స్మరిస్తూ ఉండాలి. మర్యాదలను పాటించడం, చేయకూడనివి చేయకుండా ఉండటం పట్ల తార్కికంగా వ్యవహరించాలి.

**3) మితవ్యయం –** 'సాదాజీవనం' – ఉన్నత ఆలోచనలను అవధారణ చేయాలి. శృంగార అలంకారం , ధనాహంకార ప్రదర్శన మరియు పేరు ప్రఖ్యాతులు, దుర్మార్గంతో కూడిన దుబారాకి దూరంగా ఉండడం – ఇదంతా నిరాడంబరాన్ని సూచిస్తుంది. ఇందులో చిత్ర విచిత్రాల ఫ్యాషన్లు, ఖరీదైన నగలు ధరించడం లాంటి ఏ అవకాశమూ ఉండదు. అధికంగా ఖర్చు చేసేవారు అవినీతిలో కూరుకుపోయి ఋణగ్రస్తులు కావడం చూడవచ్చు. వారిలో నీచత్వం, కుత్రతనం, దూరదృష్టి లేకపోవడం, ప్రామాణికత లోకపోవడం చూడవచ్చు.

**4) సువ్యవస్థ –** ప్రతివస్తువును సక్రమంగా అలంకరించి ఉంచుకోవాలి. చేతగానితనం, అస్తవ్యస్తత, అవ్యవస్తల దుర్గుణాలకు ఏ పనిలోను కనిపించనివ్వకూడదు. సమయాన్ని నిర్ధారించుకొని దినచర్యను తయారుచేసుకొని దానిని క్రమశిక్షణతో పాటించాలి.

చురుకుగా, ఆరోగ్యంగా ఉండడానికి ఇది చాలా అవసరం. వస్తువులను యధాస్థానంలో ఉంచకపోతే అవి చెత్తగా తయారవుతాయి. ఇదేవిధంగా అవ్యవస్థత వ్యక్తులుకూడా అసభ్యంగా, సంస్కారహీనంగా ఉంటారు.

**5) ఉదార సహకారం –** కలసి మెలసి పని చేయడంలో రసాస్వాదన చేయాలి. పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. కలసి పంచుకొని తినడం, నవ్వుతూ నవ్విస్తూ జీవించే అలవాటు చేసుకోవాలి. దీనిని సామాజికత, సహకారిత అనికూడా అనవచ్చు. ఇప్పటివరకు జరిగిన ప్రగతికి ఇదే ఆధారంగా ఉంది. భవిష్యత్తు కూడా ఈ రీతి నీతిని పాటించడం మీదనే సమున్నతంగా ఉంటుంది. ఒంటరి ప్రవృత్తి మనిషిని కుత్సితంగా, మూర్ఖుడిగా తయారుచేస్తుంది.

పై అయిదు గుణాలను పంచశీల అంటారు. అవి ఆచరణలోకి తేబడి స్పష్టంగా కనిపించాలి. ఇందువలననే ఇవి క్రమశిక్షణా వర్గంలో లెక్కించబడతాయి. ఇవేకాక భావం శ్రద్ధలతో సంబంధం ఉన్న ఉత్కృష్ట పక్షానికి చెందిన స్వభావం కూడా ఉన్నది. దానిని శ్రద్ధా, విశ్వాస స్థాయిలో అంతఃకరణ లోతుల్లో సుస్థిరంగా ఉంచుకోవాలి. వీటిని ఆధ్యాత్మిక దేవ సంపద అని కూడా చెప్పవచ్చు. ఆస్తికత, ఆధ్యాత్మికత, ధార్మికతల వివిధ పరిచయాలు ఈ నాలుగు నమ్మకాల ఆధారం మీద లభిస్తాయి. నాలుగు వేదాల సారం ఇదే. నాలుగు దిశాధారలు మరియు వర్ణాశ్రమ ధర్మం వెనుక పనిచేసే మూల ఆదర్శాలు కూడా ఇవే.

**6) తెలివి (సమఝ్‌ధారి) –** దూరదృష్టిగల వివేకం. 'నీళ్ళు – పాలు' వివేకం. ఔచిత్య నిర్ధారణ, పరిమాణాలను లోతుగా అధ్యయనం



చేస్తూ ఏదో ఒకటి చేసే ప్రయత్నం. జీవితంలోని అత్యంతవిలువైన సంపదలోని ఒక్కొక్క క్షణం శ్రేష్ఠంగా ఉపయోగించుకోవాలి. దుష్ప్రవృత్తులతో సంబంధం ఉన్న దుర్ఘటనల విషయంలో సముచిత తర్కంతో అవగాహన చేసుకోవాలి.

**7) నిజాయితీ (ఈమానదారీ)–** ఆర్థిక మరియు వ్యావహారిక రంగంలో ఎదుటి వారికి నిరాడంబరత, మంచితనం కనిపించాలి. విశ్వసనీయతను పెంచుకోవాలి. వ్యవహారంలో అనుమానాలకు తావివ్వరాదు. లోపల, బయట ఒకటిగానే ఉండాలి. మోసం, వంచన, అనైతిక ఆచరణలకు దూరంగా ఉండాలి.

**8) బాధ్యత (జిమ్మేదారి)–** మనిషి సర్వ స్వతంత్రుడే అయినా బాధ్యతలతో ఏవిధంగా బంధింపబడి ఉంటాడంటే తన మరియు పరాయి వారితో అనాచరణ అనే ప్రశ్న తలెత్తకూడదు. ఈశ్వరుడు ప్రసాదించిన శరీరం, మనస్సు మరియు విశిష్టతలతో దేనిని దుర్వినియోగం చేయరాదు. కుటుంబ సభ్యులతో పాటు దేశం, ధర్మం, సమాజం మరియు సంస్కృతిపట్ల బాధ్యతలను తత్పరతతో నిర్వహించాలి. వీటన్నింటిలో దేనిలోను అనాచరణ ప్రవేశించకూడదు.

**9) పరాక్రమం(బహాదూరి) –** సాహసం, శౌర్యం, పరాక్రమాలను ధారణ చేయడం. అవినీతి ముందు తలవంచకూడదు. అనాచారులతో ఎటువంటి రాజీ పడకూడదు. ఆపదలు చూసి గాబరా పడకూడదు. గుణ, కర్మ, స్వభావంలో ప్రవేశించే అవాంఛనీయతలతో, నిరంతరం పోరాడుతూ దానిని నిర్ధారించాలి. లోభం, మోహం, అహంకారం, చెడుసావాసాలు, దుర్వ్యసనాలు మొదలైన అనౌచిత్య విషయాలను నిర్ధించడానికి కావలసిన సంఘర్షణకు సిద్ధపడి ఉండాలి.

# 7. తొమ్మిది గుణాల అభివృద్ధియే గాయత్రీ సిద్ధి

అయిదు క్రియాపూర్వక, నాలుగు భావనాపూర్వక, ఈ తొమ్మిది గుణాల సముచ్ఛయాన్ని ధర్మ- ధారణ అంటారు. గాయత్రి మంత్రంలోని తొమ్మిది పదాలు ఈ తొమ్మిది దివ్యసంపదలను ధారణ చేసుకునే ప్రేరణను ఇస్తాయి. యజ్ఞోపవీతంలో ఈ తొమ్మిది పోగులు కూడా ఇవే. దీనిని గాయత్రి ప్రతిమగా గుర్తించాలి. దానిని నిర్వహించే తత్పరతకోసం భుజం మీద ధారణ చేయించడం జరుగుతుంది. అనగా మానవ గౌరవంతో అవిచ్ఛిన్నంగా కలిసి ఉన్న తొమ్మిది క్రమశిక్షణలతో నిండిన బాధ్యతలను భుజంమీదకెత్తుకోవడమే యజ్ఞోపవీతధారణలోని నిజమైన మర్మం. వీటినే నిజమైన భావనలతో గాయత్రి మంత్ర జీవన చర్యలో అన్వయించుకోవాలి. మంత్రదీక్ష, గురుదీక్ష సమయంలో కూడా ఈ తొమ్మిది అనుశాసనాలను హృదయంగమం చేయించడం జరుగుతుంది.

గాయత్రీ మంత్ర సాధన వలన మానవునిలో ఈ తొమ్మిది సద్గుణాలు ఉదయిస్తాయి. ఈ విషయాన్ని ఈ మాటలలో కూడా చెప్పవచ్చు. ఎవరైతే ఈ తొమ్మిది గుణాలను అవధారణ చేసుకుంటారో, వారు గాయత్రీ మంత్రంలో దాగి ఉన్న రిద్ధులు, సిద్ధులు తమలో



ఉదయిస్తున్నట్లు గమనించగలుగుతారు. మురికిగా ఉన్నచోట కూర్చోవడానికి మంచి వ్యక్తులెవరూ సిద్ధపడరు. మరి నికృష్ట చింతన, చరిత్ర, వ్యవహారాలు నడిపేవారిమీద ఏరకంగా దైవ అనుగ్రహం వర్షిస్తుందని ఆశపడాలి? దైవత్వంతో కలిసే వారికి లభించే గౌరవం వారికి ఎలా లభించగలదు?

జ్ఞానము కర్మ జంటపదాలు. ఈ రెండు కలిసి మెలిసి ఉండాలి. ఒకదానినొకటి ప్రభావితం చేయాలి. చూసేవారికి నేర్చుకున్నది, తెలుసుకున్నది, నమ్మినది కేవలం కాల్పనికం కాకుండా విధి వ్యవస్థలను తమకు అనుగుణంగా మార్చుకునేంత సశక్తంగా కనబడాలి.

జీవన సాధనతో కలిసే గాయత్రీ మహామంత్రంలోని తొమ్మిది అనుశాసనాలు పైన చెప్పబడ్డాయి. వాటిని జీవనక్రమంలోని ప్రతి విభాగంలోనూ సమన్వయ పరచుకోవాలి. లేదా శ్రద్ధ, విశ్వాసంతో, మంచి మనసుతో ఉపాసన చేస్తే దాని ప్రథమ పరిచయం ఈ సద్గుణాల అభివృద్ధి రూపంలోనే ఉండాలని ఆశించాలి. దీని తరువాతనే అలౌకిక, ఆధ్యాత్మిక, అతీంద్రియ మరియు సమృద్ధి, విభూతుల రూపంలో ప్రామాణిక పరిచయం లభిస్తుందని ఆశించాలి.

# 8. గాయత్రీ తత్వదర్శనం - భౌతిక ప్రయోజనాలు

గాయత్రీ ఉపాసన సహజ స్వరూపం – వ్యాహృతులతో కూడిన త్రిపదా గాయత్రీ జపం – 'ఓం భూర్భువః స్వః' – ఇది శీర్ష భాగం. దీని తాత్పర్యం ఆకాశం, పాతాళం మరియు ధరాతల రూపంలోని మూడు లోకాలలో ఆ దివ్యసత్తా వ్యాపకత్వాన్ని అనుభవించడం. న్యాయాధీశుడు, పోలీసుల సమక్షంలో అపరాధం చేయడానికి ఏ విధంగా సాహసం చేయలేమో, అదేవిధంగా సర్వదా, సర్వవ్యాపి, న్యాయకారి సత్తా వలన మన అన్నివైపులా ఎల్లప్పుడూ ఉన్నవని అనిపించినపుడు ఏ స్థాయిలోను అవినీతిని ఆచరించలేము. 'ఓం అనగా పరమాత్మ ఆయన విరాట్ విశ్వబ్రహ్మాండ రూపంలో వ్యాపించి ఉంటాడనే విషయాన్ని కూడా తెలుసుకోవాలి. పరమాత్మను ఆత్మశక్తిలో ఇమిడి ఉండడాన్ని చూడాలంటే స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలలో పరమాత్మసత్తా ఉన్నట్లు అనుభవం కావాలి. పరమాత్మ ప్రవేశానికి సంకోచించే ఎటువంటి మాలిన్యమూ ఈ మూడింటిలో లేకుండా చూసుకోవాలి. దానితోపాటు ఎంత ఆరోగ్యంగా, నిర్మలంగా మరియు దివ్యంగా ఉంచుకోవాలంటే, వికసించిన గులాబీపువ్వు మీద భ్రమరం సులభంగా వాలుతుంది. అదేవిధంగా మూడు శరీరాలలో పరమాత్మ రూపము కూడా కనబడాలి. ఆయన యొక్క సహజ సదాశయ



సుగంధంతో సమీపంలో ఉన్న వాతావరణం అంతా సువాసనలు వెదజల్లాలి.

గాయత్రీ మంత్ర అర్థం సరళమైనది. సర్వవిదితమైనది. సవితుః –తేజస్వి. వరేణ్యం–వరించడం, సొంతం చేసుకోవడం. భర్గో– అనౌచిత్యాన్ని (అయోగ్యతను) తేజస్సు ఆధారంతో దూరంగా నెట్టివేయడం. దేవస్య – దేవత్వ పక్షం వహించే శక్తులను, ధీమహి అనగా ధారణ చేయడం. చివరలో ఈ లక్షణాలు కలిగిన పరమేశ్వరుడు అందరి బుద్ధులను సన్మార్గంవైపు ప్రేరేపించుగాక, సద్బుద్ధిని ప్రదానం చేయుగాక అని ఈశ్వరునికి ప్రార్థన ఉన్నది. సద్భావనలు సజీవంగా ఉండి, అలాంటి సద్బుద్ధిని పొందిన వ్యక్తి తన దృష్టికోణంలో స్వర్గం లాంటి నిండైన మనఃస్థితిని మరియు ఇంపైన పరిస్థితుల రసాస్వాదన చేస్తాడని చెప్పనవసరంలేదు. అతడు ఎక్కడున్నా తన లక్షణాల బలంతో స్వర్గ వాతావరణాన్ని నిర్మించుకుంటాడు.

స్వర్గ ప్రాప్తి తరువాత దైవీ వరాల రెండవ లాభం – మోక్షం . మోక్షం అనగా ముక్తి, కషాయ–కల్మషాలనుండి ముక్తి, దోషదుర్గుణాలనుండి ముక్తి, భవ బంధనాలనుండి ముక్తి. స్వతంత్ర అస్థిత్వంలో జన్మించిన మనుషులను కోరికలు, కుతంత్రాలు తమ బంధనాలలో బంధించడమే భవబంధనం. ఆత్మను శోధించి వాటిని

తొలగించుకోగలిగితే జీవిస్తూనే మోక్షాన్ని పొందినట్లు భావించవచ్చు. ఇందుకోసం మరణ కాలం వరకు ఎదురు చూడవలసిన పనిలేదు. నిజమైన భావనలతో గాయత్రీ పూజ-ఉపాసన మరియు జీవన - సాధన చేస్తే దాని రెండు ఆత్మిక రిద్ధులు-సిద్ధులు, స్వర్గం -ముక్తి రూపంలో నిరంతరం అనుభవంలోనికి వస్తూ ఉంటుంది. ఆ రసాస్వాదనలో ప్రతి క్షణం కృతకృత్యమవుతూ ఉన్నట్లు అనుభవపూర్వకంగా తెలుస్తుంది.

గాయత్రీ ఉపాసన ద్వారా అనేక భౌతిక సిద్ధులు లేదా ప్రయోజనాలు లభిస్తాయని చారిత్రక పురాణాలలో వర్ణించబడింది. వశిష్టుని ఆశ్రమంలో ఉన్న నందినీ రూపంలోని గాయత్రి, రాజా విశ్వామిత్రుని వేలాది సైన్యానికి కొద్ది క్షణాల్లోని భోజన వ్యవస్థ ఏర్పాటు చేసి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. గాయత్రీ మాత గౌతమ మునికి అక్షయ పాత్రను ప్రసాదించింది. దాని ద్వారా ఆరోజులలో దుర్భిక్ష పీడితులైన ప్రజలకు ఆహారం లభించింది. దశరధుని చేత పుత్రకామేష్ఠి యజ్ఞం చేయించిన శృంగి ఋషికి కూడా గాయత్రీ అనుగ్రహమే లభించింది. ఆ అనుగ్రహంతో దశరధునికి నలుగురు దివ్య పుత్రులు లభించారు. ఇలాంటి అనేక కథలు-గాథలు పౌరాణిక సాహిత్యంలో నిండి ఉన్నాయి. వాటిలో గాయత్రీ సాధన యొక్క ప్రతిఫలాల చమత్కారాలు కనిపిస్తాయి.



## 9. ఇరవై నాలుగు అక్షరాల శక్తి పుంజం

గాయత్రీ మంత్రంలోని తొమ్మిది పదాలే మహాకాళి యొక్క తొమ్మిది ప్రతిమలు. ఆశ్వయుజ నవరాత్రుల నవదుర్గలలో విభిన్న ఉపచారాలతో వీటిని పూజిస్తారు. దేవీ భాగవతంలో గాయత్రి మూడు శక్తులు - బ్రాహ్మీ, వైష్ణవి, శాంభవి రూపంలో నిరూపించబడింది. నారీ వర్గ మహాశక్తులను 24 సంఖ్యలుగా నిరూపిస్తూ అందులో ప్రతి శక్తి యొక్క సువిస్తృత మహత్యాన్ని వర్ణించబడింది.

గాయత్రీ మంత్ర ఇరవైనాలుగు అక్షరాలు అంకారిక రూపం ఇతర సంఘటనలలో నిరూపించబడింది. భగవంతుని అవతారాలు పదే కాక, 24 అవతారాల వర్ణన కూడ పురాణాలలో ఉంది. ఋషులలో సప్తఋషులలాగా ఇందులో 24 ప్రముఖమైనవిగా గుర్తించబడ్డాయి. అవి గాయత్రీ అక్షరాలే. దేవతలలో త్రిమూర్తులకే ప్రాముఖ్యత ఉన్నది. అయితే వివరణలోకి వెళితే వారు అంతవరకే కాక 24 సంఖ్యలో కూడా ప్రతిష్టను పొందుతారు. దత్తాత్రేయ మహర్షి బ్రహ్మయొక్క సలహాతో 24 మంది గురువులతో తన జ్ఞాన పిపాసను తీర్చుకున్నారు. ఆ 24 గురువుల ప్రకారాంతరాన గాయత్రీ యొక్క 24 అక్షరాలే.

సౌరమండలంలో తొమ్మిది గ్రహాలున్నాయి. సూక్ష్మ శరీరంలో ఆరు చక్రాలు, మూడు గ్రంథులు విఖ్యాతమైనవి. ఈ విధంగా వీటి సంఖ్య తొమ్మిది అవుతుంది. వీటన్నింటి వేరు వేరు అభ్యర్ధనల రూపు రేఖలు సాధనా శాస్త్రాలలో వర్ణించబడ్డాయి. గాయత్రీ యొక్క తొమ్మిది పదాల వ్యాఖ్యలో వీటిలో ఏ భాగాన్ని, ఏ విధముగా సాధన చేస్తే దాని ఫలస్వరూపముగా ఏ విధంగా దానిలో దాగి ఉన్న దివ్య శక్తులు లభిస్తాయో నిరూపించబడింది. అష్టసిద్ధులు, నవనిధులు ఈ వలయం లోని విభిన్న రంగాల ప్రతిక్రియగా భావించవచ్చు. అతీంద్రియ శక్తుల రూపంలో పరామనోవైజ్ఞానిక వేత్తలు మానవీయ శక్తిలో ఏ శక్తులు దాగి ఉన్నాయో వర్ణించి నిరూపిస్తారో అవన్నీ గాయత్రీ మంత్ర ఖండ-ఉపఖండాలతో పూర్తిగా కలుస్తాయి. దేవీ భాగవతం విస్తృత ఉపపురాణం. అందులో మహాశక్తికి చెందిన అనేక రూపాల వివేచన మరియు వరుసక్రమం ఉన్నది. వాటిని గాయత్రీయొక్క రహస్యమయ శక్తుల ఉద్ఘాటనగా కూడా చెప్పవచ్చు. ఋషి యుగానికి చెందిన దాదాపు తపస్వులందరు గాయత్రీ ఆధారంగానే ముందుకు సాగారు. మధ్యకాలంలో కూడా ఎన్నో సిద్ధపురుషుల కథనాలు, వారి సిద్ధులు, శక్తులకు ఆధారం గాయత్రీ అనే రహస్యాన్ని



తెలియజేస్తున్నాయి.

ఈ సంధర్భంలో ఇంకా ఎక్కువ విషయాలు తెలుసుకోవాలను కుంటే అఖండజ్యోతి సంస్థాన, మధుర ద్వారా ప్రచురింపబడిన గాయత్రి మహావిజ్ఞాన మూడు భాగాలను చదవవచ్చు. దానితోపాటు గ్రంథ రచయిత సామాన్య వ్యక్తిత్వము, స్వల్ప సాధకుడయ్యుండే ఎంతపెద్దదైన కార్యాన్ని ఎంతపెద్ద సంఖ్యలో పూర్తి చేశాడన్నది కూడా అన్వేషించవచ్చు. దానిని ఎవరైనా సమర్థుడైన వ్యక్తి అయిదు జన్మలు లేదా అయిదు శరీరాల సహాయంతోనే పూర్తిచేయగలడు.

ఇతర ధర్మాలలో తమ సాంప్రదాయాలతో సంబంధం ఉన్న ఒక్కొక్క మంత్రమే ప్రముఖంగా ఉంది. భారతీయ ధర్మానికి కూడా ఒక్కటే ఉత్పాదక ధార-గాయత్రి. దాని విస్తరణ రూపంలోనే - చెట్టుమొదలు, రెమ్మలు, ఆకులు, పళ్ళు, పూలు మొదలైన వాటి రూపంలోనే - వేదాలు, శాస్త్రాలు, ఉపనిషత్తులు, స్మృతులు, దర్శనాలు, సూక్తులు మొదలైనవి విస్తరించాయి. ఒకటి అనేకంగా అనేకం ఒకటిగా అయ్యే ఉపాయం గాయత్రి జ్ఞాన విజ్ఞానానికి చెందిన, అనేక దిశాధారలతో, సాధనలో వివేచన చేసి విభిన్న భాగాల సాధన ద్వారా విస్తార రహస్యాన్ని చక్కగా అర్థం చేసుకోవచ్చు.

## 10. శిఖా - సూత్రం : గాయత్రి అందరికోసం

క్రైస్తవుల క్రాస్, మహమ్మదీయుల చంద్రుడు, నక్షత్రంలాగా శిఖ-సూత్రం హిందూ మతానికి ప్రతీకలు. సృష్టి ప్రారంభంలో ఓంకారం, ఓంకారం నుండి వ్యాహృతుల రూపంలో మూడు తత్వాలు లేదా మూడు గుణాలు, మూడు ప్రాణాలు. దీని తరువాత అనేకానేక తత్వదర్శనాలు, సాధనా విధానాలు, వివిధ భాగాల విస్తరణ, సృష్టితో కలసి ఉన్న అనేక రహస్యాలు కూడా ఆక్రమ ఉపక్రమంతోనే జోడింపబడి ఉన్నాయని భావించవచ్చు. చివరలో మిగిలిపోయే ఒకే ఒకటి, గాయత్రి బీజ మంత్రిం ఓంకారమ్.

అవగాహనా స్థితికి వచ్చిన ప్రతి హిందూ బాలకునికి ద్విజత్వ దీక్ష ఇవ్వబడుతుంది. అతని శిరస్సుమీద గాయత్రీ ధ్వజారోహణం శిఖ రూపంలో చేయబడుతుంది. సూత్రం అనగా యజ్ఞోపవీతం. దానిని ధరించడం అంటే నర-పశువు నుండి నర-దేవత జీవితంలో ప్రవేశించడం. ద్విజత్వం అంటే జీవన చర్యను ఆదర్శాల క్రమశిక్షణలో బంధించడం. అనుక్షణం స్మరించుకోవడానికి వీలుగా హృదయం, భుజం, వీపు మొదలైన ప్రముఖ శరీర అంగాల మీద ప్రతిక్షణం ధారణ చేసి ఉంటుంది. కనుకనే తొమ్మిది గొప్ప సద్గుణాల ప్రతీక -ఉపనయనాన్ని ప్రతి యువకుడు ధారణ చేయాలి.

మధ్యకాల సామంతవాద అంధకారయుగంలో



ప్రతిరంగంలోను వికృతులు చొరబడ్డాయి. అవి సంస్కృతిపరమైన అనుభూతులు మరియు ప్రతీకలను కూడా వదలలేదు. గాయత్రీ మహామంత్రం బ్రాహ్మణ వంశానికేనని, ఇతరజాతులు దీనికి దూరంగా ఉండాలని చెప్పడం ప్రారంభమైంది. స్త్రీలు కూడా గాయత్రితో సంబంధం పెట్టుకోకూడదు. దానిని ఇతరులెవరూ విని, నేర్చుకునే విధంగా సామూహికంగా ఇవ్వరాదు. అలాంటి కల్పిత ప్రతిబంధకాలు ఎందుకు ఏర్పాటు చేసారా అని కారణాన్ని అన్వేషిస్తే అర్థమయ్యేది ఒకటే - మధ్యకాలంలో అనేక మత సాంప్రదాయాలు,వర్షాకాలంలో ప్రస్ఫుటించే చెట్లు, చేమలలాగా ఉద్భవించినపుడు అవి తమతమ వేరువేరు విధి వ్యవస్థలు, ఆచార పరంపరలు, భక్తి - సాధనలు మొదలైనవి తమ తమ పద్ధతిలో ఏర్పాటు చేసుకున్నారని తెలుస్తుంది. ఆ మార్గంలో అనాది మాన్యతగల గాయత్రీ ఇబ్బంది కలిగించి యుండవచ్చు. వారి పప్పులుడక్క పోయి ఉండవచ్చు. అలాంటి దశలో వారందరూ అనాది నమ్మకాలపట్ల అనేక సందేహాలను ఉత్పన్నంచేసి, ఆద్వారా మంచివారి ధ్యానాన్ని ఈ శాశ్వత ప్రతిష్ఠాపన నుండి విరక్తులు చేయ్యాలని ఆలోచించి ఉండవచ్చు.

కలియుగంలో గాయత్రీ మంత్రం ఫలించదు. ఈ కథనం కూడా అలాంటి వ్యక్తులదే. యుగనిర్మాణ ప్రణాళిక ఏవిధంగా గాయత్రీ మంత్రంతో ప్రపంచంలోని స్త్రీ పురుషులను ఈ

దిశాధారలో జోడించిందో, దీనితో వారందరికీ ఉల్లాసంతో కూడిన ప్రతిఫలం ఏవిధంగా లభించింది, గాయత్రీ ఉపాసనతో పాటు జీవన-సాధనను కూడా జోడించుకున్నారో వారికి చెప్పవచ్చు. వారి ప్రతిపాదనలే నిజమై ఉంటే గాయత్రి ఉపయోగకరం కాదనే విషయాన్ని లోకులందరూ అంగీకరించి ఉండేవారు. కాని వివేచనతో తెలిసేదేమంటే ఈ రోజులలోనే అది విశ్వవ్యాపితంగా విస్తరించింది. అనుభవ ఆధారంగా అందరూ 'సద్బుద్ధి' అనే ఉపాసననే ఈ కాల విలువు మరియు శ్రేష్ఠమైన ఉపాసన అని తెలుసుకుంటున్నారు.

ఈ సందర్భంగా స్త్రీ, పురుషుల మధ్య ఎటువంటి తేడాను అంగీకరించరాదు. గాయత్రీ స్వయంగా మాతృరూపి. తల్లి ఒడిలో ఆమె పుత్రికలను కూర్చోనివ్వకపోవడం ఇది ఎక్కడి న్యాయం? భగవంతునితో సంబంధం ఏర్పరచుకునేటపుడు 'త్వమేవ మాతా చ పితా త్వమేవ' అన్న శ్లోకంలో పరమాత్మ ను ముందు మాత, తరువాత తండ్రి, మిత్రుడు, స్నేహితుడు, గురువు మొదలైన రూపాలుగా చెప్పబడింది. గాయత్రికి స్త్రీ రూపాన్నివ్వడంలో ఒక ప్రయోజనం కూడా ఉన్నది. అదేమిటంటే మాతృశక్తి పట్ల ఈరోజులలో ఉన్న అవహేళన లేదా అజ్ఞాన భావాలను నాశనం చేయడం. ముందున్నది నారీశతాబ్దం. ఇప్పటివరకు ప్రతివిషయంలోను పురుషునికి ప్రాముఖ్యత నివ్వడం, స్త్రీలను హీనంగా చూడటమేగాక,



హేయంగా వంచితులను చేయడమే వారి యోగ్యతగా భావించడం జరుగుతుంది. రాబోయే రోజులలో ఈ నమ్మకం తారుమారవుతుంది. స్త్రీ శక్తికి ప్రాధాన్యత లభించనున్నది. ఇలాంటి దశలో భగవంతునికి స్త్రీ రూపంలో ప్రాముఖ్యం లభిస్తే అందులో కొత్తదనం, అపనమ్మకం ఏమీ ఉండవలసిన అవసరంలేదు. ఇది శాశ్వత పరంపరకు పునర్జన్మ మాత్రమే. సృష్టికర్త అన్నిటికంటె ముందు ప్రకృతిని స్త్రీ రూపంలోనే సృష్టించాడు. ఆమె ఉదరం నుండి ప్రాణాల ఉద్భవం, ఉత్పాదన విధి తయారైంది. మరి స్త్రీలను గాయత్రీ సాధనకు, ఉపనయన ధారణకు దూరంగా ఉంచడం ఏరకమైన బుద్ధిమంతుల లక్షణం. శాంతికుంజ్ గాయత్రీ ఉద్యమం ఈ ప్రసిద్ధ ప్రతిబంధకాలను ఎంతో తత్పరతతో, ఎంతో విజయవంతముగా తొలగించినది. ఎవరైనా సరే, ఎక్కడయినా సరే గమనించవచ్చు. గాయత్రీ ఉపాసన మరియు యజ్ఞోపవీత ధారణనను ఎటువంటి బేధభావాలు లేకుండా అందరికి యోగ్యంగా తయారుచేయబడింది. దాని సత్పరిణామం కూడా ప్రత్యక్షంగా చూడవచ్చు. రాబోయే రోజులలో ప్రపంచం అంతా ఒక కేంద్రంవైపు ముందుకు సాగుతోంది. ఇలాంటి దశలో గాయత్రికి సార్వభౌమ గౌరవం లభించి సార్వజనీనంగా అయితే దానిలో ఆశ్చర్యపడవలసినది ఏమీలేదు.

## 11. యజ్ఞము - గాయత్రి పరస్పర పూరకాలు

గాయత్రికి పూరకం మరొకటి ఉన్నది – యజ్ఞము. రెండింటి కలయికతోనే ఒక పూర్ణ ఆధారం నిర్మించబడుతుంది. భారతీయ సంస్కృతికి జననీ – జనకులుగా యజ్ఞము – గాయత్రిలకు గుర్తింపు లభించింది. వీరే ప్రకృతి – పురుషులు. వీరికి మహామాయ మరియు పరబ్రహ్మల సంయుక్త కలయికగా గుర్తింపు లభించింది. ఇందువలననే గాయత్రీ దైవిక సాధనలో అగ్నిని సాక్షిగా ఉంచుకోవడం, దీపం, అగరుబత్తి మొదలైన వాటిని వాడే ప్రక్రియ నడుస్తున్నది. గాయత్రీ పురశ్చరణ తరువాత జప అనుపాతంలో హవనం చేసే ఆహుతులు ఇచ్చే విధానం ఉన్నది. రెండూ కలిపి గాయత్రి యజ్ఞప్రక్రియ తయారవుతుంది. ధార్మిక కర్మకాండలలో ఇదే సర్వోపరి. ధర్మకృత్యాలు, హర్షోత్సవాల శుభారంభ సమయంలో కూడా గాయత్రీ యజ్ఞం చేస్తుంటారు. షోడశ సంస్కారాలు, పండుగలు, పర్వదినాలలో ఇది ప్రముఖమైనది. అనివార్యమైనది.

యజ్ఞాగ్ని ఒడిలో భారతీయ ధర్మానుయాయులను చితి మీద నిద్రపుచ్చుతారు. జన్మకాలంలో నామకరణం, పుంసవనం మొదలైన సంస్కారాల సమయంలో యజ్ఞం జరుగుతుంది. యజ్ఞోపవీత సంస్కార చర్చలో 'యజ్ఞ' పదమే ముందుగా ప్రయోగించబడుతుంది. వివాహంలో అగ్ని చుట్టూ ఏడు ప్రదక్షిణాల ప్రముఖ విధివిధానం



ఉన్నది. వానప్రస్థం కూడా యజ్ఞ సాక్షిగా ఇవ్వడం జరుగుతుంది. అన్ని పండుగలు, పర్వదినాలు యజ్ఞాగ్ని కలిస్తేనే పరిపూర్ణమవుతాయి. దీనిని విస్మరించిన కాలంలో అశిక్షితులైన మహిళలు కూడా బలివైశ్య రూపంలో చిహ్న పూజగా చేసేవారు. హోలీ అయితే వార్షిక యజ్ఞము. నవధాన్యాలను తమకోసం వాడుకొనే ముందుగా అందరూ వాటిని యజ్ఞ పితకు అర్పణ చేసి తరువాత స్వయంగా తినే ఆచారం ఉన్నది.

గాయత్రీ యొక్క ఒక అవిచ్ఛిన్న పక్షం 'యజ్ఞం'. దీనిని ప్రాచీనకాల నమ్మకాల ప్రకారమైతే పరబ్రహ్మ ప్రత్యక్ష నోరుగా గుర్తించబడింది. ప్రథమ వేదం–ఋగ్వేదం ప్రథమ మంత్రంలో యజ్ఞాన్ని పురోహితుడుగా సూచించబడింది. దీనితో పాటు అది హోమం చేసేవారిని మణిమాణిక్యాల తో సుసంపన్నం చేస్తుందని చెప్పబడింది. అగ్ని యొక్క శక్తి, తేజస్సు ఎలాంటి వంటే వాటిని ప్రతి ఒక్కరూ ధారణ చేయాలి. అగ్ని తన సంపర్కంలోకి వచ్చేవారికి తన శక్తిని ప్రసాదిస్తుంది. అలాంటి రీతి, నీతి మనకు కూడా ఉండాలి.

శాంతికుంజ్ యొక్క బ్రహ్మవర్చస్ పరిశోధనా సంస్థలో ఉన్నత వైజ్ఞానిక శిక్షణ పొందిన విశేషజ్ఞుల ద్వారా పరిశోధనలు జరుగుతున్నాయి. అందులో గాయత్రీ మంత్ర ఉచ్చారణ మరియు యజ్ఞము ద్వారా ఉత్పన్నమయ్యే శక్తి యొక్క ప్రభావం ఆధ్యాత్మికతకే పరిమితమా లేక భౌతిక రంగం మీద కూడా పడుతుందా అని

విశ్లేసించారు. గాయత్రీ మంత్రంతో జోడించబడియున్న యజ్ఞ, శక్తి పశు పక్షులు, వృక్ష - వనస్పతులు ఎదుగుదలలో సహాయపడుతుందని కనుగొనబడినది. అందులో మానవుల శారీరక, మానసిక రోగాలను నివారించగలిగే విశేష శక్తి కూడా ఉన్నది. కాలుష్య నివారణ, వాతావరణ శోధన కూడ దీని మాధ్యమంగా సహజంగానే జరుగుతుంది. ఇవే కాకుండా ఇంకా విస్తరించి ఉన్న అనేక సమస్యలను నివారించగలిగే మరికొన్ని సంభావనలు ఉత్పన్నమయ్యే అవకాశం కూడా ఉన్నది. బ్రహ్మవర్చస్సు లోనే కాక దేశం మూల మూలల్లో యజ్ఞపరంపరను ప్రోత్సహిస్తూ తద్వారా ఉత్పన్నమైన శక్తి వలన సత్ప్రవృత్తుల సంవర్ధన మరియు దుష్ప్రవృత్తుల - ఉన్మూలనలో ఎక్కడ ఏవిధంగా ఎంతవరకు సహాయం లభిస్తుందో చూడడం జరిగింది. గాయత్రీ యజ్ఞాలను ఒక స్వతంత్ర ఉద్యమ రూపంలో ధర్మానుష్టాన స్థాయిని ప్రదానం చేయడం జరిగింది. ఈసందర్భంగా హాజరైన జనసముదాయానికి గాయత్రీ యజ్ఞంలో ఉన్న అత్యున్నత ప్రతిపాదనల అవధారణతో వ్యక్తిగత, సామూహిక అభ్యుదయంలో ఎంతగొప్ప సహకారం లభిస్తుందో అర్థమయ్యేలా తెలియజేయడంకూడా జరుగుతున్నది. గడిచిన రోజులలో ఆధ్యాత్మిక ప్రభావమును వ్యాపక రూపంలో విశ్లేషణ చేసి అది ప్రతివిషయంలోనూ ఉపయోగకరంగా ఉంటుందని గుర్తించబడింది.



## 12. ఒక ఆధ్యాత్మిక ప్రయోగం

ఇది యుగసంధివేళ. 20వ శతాబ్ది యజ్ఞాగ్ని అవాంఛనీయతలను సమాప్తం చేసి, ఇరవై ఒకటవ శతాబ్దంతో ఉజ్వల భవిష్యత్తు ఆగమనం మరియు సత్యయుగ పునరాగమన వాతావరణాన్ని నిర్మించబోతున్నది. రెండు శతాబ్దాల మధ్యవర్తి అవధ యుగసంధి ఇప్పుడు జరుగుతున్నది. ఈ ప్రయోజనం కోసం ఎక్కడ వ్యావహారిక ప్రత్యక్ష ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయో, అక్కడ ఒకకోటి మంది యాజకులతో ఒక లక్ష గాయత్రీ యజ్ఞములు ఈ రోజులలోనే జరుగుతున్నాయి. భగీరథుని గంగావతరణ లాంటి అభినవ సుయోగం మరోసారి దిగి వస్తుందనే ఆశ కలుగుతోంది. సన్నటి గొంతు లౌడ్‌స్పీకర్‌తో కలిస్తే చాలాదూరం వరకు వినబడుతుంది. అదేవిధంగా గాయత్రీ మంత్రంతో యజ్ఞ ప్రతాపం కలవడం వలన అభీష్ట ఉద్దేశ్యాలు విస్తరిస్తాయి. రేడియో ప్రసారాలు, దూరసంచార క్రియలో కూడా ఈ విధానమే పని చేస్తుంది. యజ్ఞాగ్ని విద్యుత్తు , గాయత్రి మంత్ర పదాల క్రమంతో కలిసి అభీష్ట ధర్మకృత్యాన్ని ప్రాంతీయంగానే కాక వ్యాపక క్షేత్రాన్ని ప్రభావితం చేస్తుంది. దాని వలన ప్రజలు అనేకరకాల లాభాలను పొందుతారు.

బ్యాటరీలు చాలా పెద్దవి ఉంటాయి. గడియారంలో కూర్చునేంత చిన్నవిగాను ఉండి దానిని ఒక సంవత్సరం పాటు నడిపిస్తూ ఉంటాయి. గాయత్రీ యజ్ఞం పెద్ద ఆకారంగాను ఉండవచ్చు. దీప యజ్ఞ స్థాయిలో

చిన్నదిగాను ఉండవచ్చు. నిప్పురవ్వలు చిన్నవిగానే ఉంటాయి. కాని వాటిలో ఉండే జ్వాల దావానలంగా మారే అవకాశం కూడా ఉంది.

గాయత్రీ మంత్రం ఆకారంలో చిన్నదే అయినా దానిలో ఉన్న శక్తి అలాంటి చమత్కారాన్ని ఉత్పన్నం చేస్తున్నది. ఖరీదైన సాధన-సామాగ్రి, దీర్ఘ సమయం మరియు పురోహితుల దాన, దక్షిణల భారాన్ని భరించలేక వీటిని వదిలివేస్తున్న ప్రస్తుత సమయంలో దీపయజ్ఞ రూపంలో గాయత్రీ మంత్ర అభినవ ప్రయోగం వాడుకలోకి తేబడింది. దాని ప్రతిఫలం కూడా ఉచ్చస్థాయిది గాను, వ్యాపక క్షేత్రాన్ని ప్రభావితం చేసేదిగాను గమనించాము.

యుగసంధి వర్తమాన పది సంవత్సరాలలో శాంతికుంజ్ నుండి రెండు అత్యంత ప్రచండ సంకల్పాలు ఆవిర్భవించాయి. ఒకటి దీప యజ్ఞాల మాధ్యమంగా ఒక లక్షమంది సాధకులను తయారుచేయడం. రెండవది - జరుగుతున్న ప్రయత్నాలలో భాగస్వాములు కావడానికి ఒకకోటి మంది వ్యక్తులను జోడించడం. రెండు ప్రయోజనాలు ఎంత వేగంగా సంపన్నమవుతాయో, అదే అనుపాతంలో నవయుగ, సత్యయుగ పునరాగమనానికి అనుకూలమైన వాతావరణం తయారవుతూ ఉంటుంది. ఈ ప్రయోగము మరియు ప్రయత్నం విజయం సాధిస్తుందనే విశ్వాసం ఉద్యమం ప్రారంభంలోనే కనబడుతూ ఉన్నది. భవిష్యత్తు విషయంలో నవయుగ అవతరణ నియమిత



సమయానికే అయి తీరుతుందని నమ్మకం కలుగుతున్నది.

పురుషార్థం, పరమార్థం ఈ రెంటి సమన్వయంతో ఒకటి మరియు ఒకటి అంకెలు పక్కపక్కన వేస్తే, రెండు కాక పదకొండు అవుతుంది. ఈ కథనంలో యదార్థత ప్రస్తుత దీపయజ్ఞములతో ఫలించడం చూస్తున్నాము. ఒక లక్ష సంఘటిత ఆధ్యాత్మిక ప్రయోగాలు, ఒకకోటి మంది ద్వారా జరిగే సృజనాత్మకతలు, రెండూ కలిసి నవయుగ అవతరణ సంభవం చేస్తే అది మత్స్యావతారం లాగా విశ్వవ్యాపితం కావడంలో ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు.

ప్రస్తుతం వ్యక్తులు మరియు సమాజం ముందున్న ఆపదలు, కలహాలకు ముఖ్యకారణం బుద్ధి దారి తప్పటమని ఆలోచనా శీలురు మరియు యుగమనీషీలు అంగీకరిస్తున్నారు. భ్రష్ట చింతనతో దుష్ట ఆచరణ, దాని ఫలితంగా అనర్థాల తుఫాను వచ్చింది. దానిని నివారించడానికి ఆలోచనా క్రాంతి ఒక్కటే ఏకైక ఉపాయం. ప్రజలను సంస్కరించడం మినహా కలహాలు అనేక స్వరూపాలను నివారించడం సాధ్యంకాదు. ఆలోచనా విప్లవం (విచార క్రాంతి) మన యుగానికి అన్నిటికంటే పెద్ద అవసరం. దీనిని సాధించడానికి గాయత్రీ యజ్ఞంలో ఉన్న తత్వజ్ఞానాన్ని ప్రజల మనస్సులలో ప్రతిష్ఠింపజేయాలి. దానితోపాటు ఆదిశక్తి లేదా సమగ్రశక్తిగా పేరుగాంచిన గాయత్రీ ఉపాసనను కూడా ఆశ్రయించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఎవరో కొంతమంది కఠోర తపస్సుచేసే కర్తవ్యాన్ని పూర్తిచేస్తే సరిపోదు. దీనితో ప్రజల ప్రాణ చైతన్యాన్ని కూడా సమన్వయం చేయవలసిన అవసరం ఉంది. అత్యధిక ప్రజలు ఒకస్థాయి సాధనా పద్ధతిని అవలంభించి, దాని సహాయంతో సాధ్యమయ్యే సామూహిక ప్రాణశక్తిని విస్తరింప జేస్తూ ఉండాలి. దానిని పరిమితంగా ఉంచడం వలన పని జరగదు. దాని విస్తరణ మరియు బాహుళ్యంతోనే అభీష్ట ప్రయోజనాలు పూర్తయ్యే లక్ష్యం నెరవేరుతుంది.

అనేక ప్రయోజనాలకోసం అనేక గాయత్రీ ఉపాసనా విధి విధానాలున్నాయి. వాటి విస్తృత వర్ణన సాధనా విజ్ఞానంతో సంబంధం ఉన్న శాస్త్రాలు, అనుభవాలు మరియు నిష్ణాతులైన వారి నుండి పొందవచ్చు. యోగ్యులైన గురువుని ఎన్నుకొని ఆయన మార్గదర్శనంతో చేసేసాధన అగణిత ప్రయోజనాలను అందిస్తుంది. మానసిక జపం ఎక్కడ చేసినా ఎటువంటి ఆపదా ఉండదు. కాని ఏదైనా ప్రయోజనంకోసం సంకల్పించి అనుష్ఠానం చేయాలనుకుంటే విధి విధానాలను వివరంగా తెలుసుకుని ప్రారంభించాలి. గాయత్రి ఉపాసన ఏసాధకునికీ ఎటువంటి హాని తలపెట్టదనే విషయాన్ని బాగా గుర్తుంచుకోవాలి. నిజానికి గాయత్రి సాధన ఎప్పుడూ ఎటువంటి నష్టాన్ని సాధకునికి కలగచేయదు. ఎందుకంటే అది సద్బుద్ధి అవధారణ సాధన.



## 13. ఆత్మ శోధన సాధనకు అనివార్యం

శస్త్ర చికిత్స చేసేముందు పరికరాలను ఉడకబెట్టాలి. సినిమా థియేటర్లో ప్రవేశించేవారికి గేట్‌పాస్ ఉండాలి. పూజ-ఉపాసనల కర్మకాండలను ఆచరించేముందు సాధకుని నిజజీవనచర్య ఉన్నత స్థాయిలో ఉండాలి. ప్రాచీన కాలంలో ఈ నిజం ఆధ్యాత్మిక విజ్ఞానంలో మొదటి చరణంలోకి ప్రవేశించే వారు ముందే తెలుసుకోవలసి వచ్చేది. ఇప్పుడయితే అందరూ కర్మకాండలే అంతా అనే నమ్ముతారు. ఏదో ఒక విధానంలో ఏవో వస్తువులు ఏవో కొన్ని పదాల ఉచ్చారణ ద్వారా మనోవాంఛిత అభిలాషలు నెరవేరుతాయని అనుకుంటున్నారు. ఈ సిద్ధాంత విహీన ప్రక్రియ ద్వారా ఏ పరిణామం లభించక, సమయం వృధా అయినప్పుడు ఆ దోషాన్ని ఎవరెవరిమీదో నెట్టివేస్తుంటారు. అక్షరమాలను నేర్చుకోవడంలో నమ్మకంలేనివారు ఎమ్.ఏ పట్టాకోసం పరుగులు తీస్తుంటారు. రాజయోగ నిర్మాత పతంజలి మహర్షి ముందుగా యమ నియమాల పాలనకే ప్రాముఖ్యత నిచ్చాడు. దాని తరువాతే ఆసనాలు, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి మొదలైన సాధనాత్మక ప్రయోజనాల శిక్షణ నిచ్చాడు. <u>గాయత్రీ మంత్రసాధకులు ముందుగా సద్బుద్ధి ధారణ మరియు సత్కర్మలను ఆచరించే ప్రక్రియను చేపట్టాలి</u>. మొదట తరగతి ఉత్తీర్ణత పొందిన తరువాతే రేఖాగణితం, బీజగణితం, వ్యాకరణం మొదలైన వాటిని

అభ్యసించాలి. ఈనాటి సిగ్గుపడవలసిన విషయం ఏమిటంటే అందరూ విది-విధానాలు, కర్మ కాండలు మరియు మంత్రోచ్ఛారణలే సమగ్రమైనవని భావిస్తున్నారు. దానితోనే వారిమీద దైవీ వరదానాలు కురుస్తాయని సిద్ధులు, శక్తులు పొందుతామని అనుకుంటారు. ఆధ్యాత్మిక విద్య ఇంద్రజాలమో, గారడీయో కాదని తెలుసుకోవాలి. దాని వెనుక వ్యక్తిత్వమును సానబట్టాలి. ఉత్కృష్టంగా తయారుచేసుకోవాలి. ఇది అనివార్యమైన షరతు. దీనిని ప్రథమ చరణంలోనే పూర్తిచేయాలి.

బజారులో మంత్ర-తంత్రాల పుస్తకాలు అమ్ముడవుతూ ఉంటాయి. వాటిలో ఏదో ఒక కర్మకాండ చేస్తే ఏదో సిద్ధి లభిస్తుందని వ్రాసి ఉంటుంది. గురువులమని చెప్పుకునే వారు కూడా అలాంటి కొన్ని క్రియా-ప్రక్రియలే సంపూర్ణమని భావించి శిష్యులకు అవే చెబుతుంటారు. ఇలాంటి భ్రమగ్రస్తులలో ఒకరిని ధూర్తుడిగా మరొకరిని మూర్ఖుడిగా చెప్పడంలో ఎటువంటి అత్యుక్తిలేదు. ధాతువులు, రసాయనాలు మరియు విషాన్ని ముందుగా శోధించి, కాల్చి, నూరి అనేక విధాలుగా సంస్కరించి తరువాత ఔషధాలుగా వినియోగించడం జరుగుతుంది. మకరధ్వజం లాంటి రసాయనాన్ని తయారుచేసి ప్రారంభఝుంఝూటం తప్పించి ఎవరైనా పచ్చిదే తినడం మొదలుపెడితే బలాన్ని పొందే ఆశ అటుంచితే, హాని అధికంగా జరుగుతుంది.

పూజా-పారాయణలను శృంగారంగా, సంస్కరించబడిన



జ్ఞానాన్ని పరిపుష్టజీవనంగా చెప్పవచ్చు. ఆరోగ్యంగా ఉంటూ శృంగారం కూడా అలంకారికంగా ఉంటే నష్టంలేదు. కాని శృంగారం ఒక్కటే అలంకారికంగా మారి శరీరాన్ని కృశింపజేసి, రోగగ్రస్తంగా తయారుచేసి హాస్యాస్పదంగా తయారవుతుంది. ప్రస్తుతం శృంగారమే అంతా అని భావిస్తున్నారు. ఆరోగ్యం అవసరం లేదని నమ్ముతున్నారు. మంత్ర - తంత్రాల కర్మకాండ పూర్తి చేసి పెద్దపెద్ద కోరికలను ఆశిస్తూంటారు. నమ్మకం దెబ్బతిని ఎటువంటి ప్రయోజనాలు సిద్ధించకపోతే నాస్తికులుగా మారే చర్చను సాగిస్తుంటారు.

ఇక్కడ విభిన్న రకాల కర్మకాండలను గురించి ఎందుకు చర్చించడం లేదంటే జీవన- సాధన గనుక చేసినట్లయితే నామాన్ని తిరగేసి చదివినవారు కూడా బ్రహ్మ సమానులుగా తయారైన సంఘటనలు అనేకం వున్నాయి. కేవలం రామనామ ప్రభావంతోనే రాతి శిలలు నీళ్ళలో తేలడం లాంటి కథలు, గాథలు నిజంగానే ం జరిగాయి. ఇతరత్రా రావణుడో, మారీచుడో, భస్మాసురుడో మొదలైన వారు చేసిన కఠోర శివసాధనకూడా పరిణామం కూడా అనర్థాన్ని ముందుకు తెచ్చింది. మాతృశక్తి పవిత్రతను ఉత్కృష్టతను అంతఃకరణ మర్మస్థలం వరకు తీసుకెళితే అప్పుడుకూడా ఈ కళ్ళతోనే ఎప్పుడయినా, ఎక్కడైనా దేవీ సాక్షాత్కారం లభించడం ప్రారంభమవుతుంది.

## 14. ఉపాసనా విధానం - తత్వదర్శనం

సామాన్య విధి-విధానంలో ఓంకారం-వ్యాహృతి సమేత త్రిపదా గాయత్రీ జపం శాంత ఏకాగ్ర మనసుతో చేస్తే అభీష్ట ప్రయోజనాలు సిద్ధిస్తాయి. జపంతోపాటు ధ్యానం కూడా అనివార్యం. గాయత్రి మంత్రదేవత సవిత. ప్రాతఃకాలంలో ఉదయించే స్వర్ణిమ సూర్యుడిని సవిత అంటారు. గాయత్రీ మంత్రజపంలో ఆ ధ్యానాన్ని చేయాలి. దానితోపాటు సవిత యొక్క స్వర్ణిమ కిరణాలు శరీరంలో ప్రవేశించి ఓజస్సును, మనఃక్షేత్రంలో ప్రవేశించి తేజస్సును మరియు అంతఃకరణం దాకా వెళ్ళి వర్చస్సును లోతుగా స్థాపిస్తున్నవని - స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల సామర్థ్యాన్ని, పవిత్రతను, చురుకుదనాన్ని పెంచుతున్నవనే భావనను కూడా వెలుగులోకి తేవాలి. ఈ నమ్మకం కేవలం భావనగానే ఉండక ఫలించబోయే ప్రక్రియలను కూడా తెలియచేస్తుంది. నిజమైన గాయత్రీ సాధన చేసేవారిలో ఈ మూడు విశేషతల ప్రస్ఫుటించడం చూడవచ్చు.

శుద్ధస్థానంలో, శుద్ధ ఉపకరణాలను ప్రయోగిస్తూ శుద్ధ శరీరంతో గాయత్రీ ఉపాసన కోసం కూర్చుంటారు. ఎందుకంటే ఆధ్యాత్మిక ప్రయోజనాలలో అన్ని విధాల శుద్ధత అవసరం. ఉపాసన



సమయంలో చిన్న జలపాత్రను కలశంగాను మరియు ధూపబత్తీ లేదా దీపాన్ని అగ్నిరూపంలో పూజావేదిక మీద స్థాపించే ఆనవాయితీ ఉన్నది. పూజా సమయంలో అగ్నిని స్థాపించడమంటే అగ్నిని ఇష్టమైనదిగా గుర్తించడం మరియు తేజస్సు, సహకారం, ఆత్మీయత లాంటి గుణాలు మన మనస్సులో కలగలుపుకోవడం. జలం అనగా -శీతలత్వం, శాంతి, వినయాలను వరించడం.

పూజావేదిక మీద సాకార ఉపాసన చేసే వారు గాయత్రీ మాత ప్రతిమను ఉంచుతారు. నిరాకార ఉపాసనములో సూర్యుని పటం లేదా దీపం లేదా అగ్నిని ఉంచితే పని జరిగిపోతుంది. పూజా సమయంలో ధూప, దీప, నైవేద్యం, పుష్పాలు మొదలైన వాటిని ప్రయోగించడం జరుగుతుంది. ఇవ్వన్నీ కూడా ఆదర్శాలకు ప్రతీకలు. అక్షతలు అంటే మన సంపాదనలో ఒక భాగాన్ని భగవంతునికి అర్పిస్తూ ఉండడం. దీపం అంటే స్వయంగా కాలిపోతూ ఇతరులకు వెలుగునివ్వడం. పుష్పాలు శోభాయమానంగా ఉంటాయి. సువాసనగా కూడా ఉంటాయి. మనిషికూడా తనజీవితాన్ని ఈ విధంగానే గడపాలి. పంచోపచార పూజా సామగ్రి భగవంతునికి అవసరమని సమర్థించడం జరుగదు. సాధకుడు నిజంగా తన భక్తి భావనలో ఈ సద్గుణాలు కలిగి ఉండడం అనివార్యమని భావించడం లేదా ఆ దివ్యసత్తాను

తెలుసుకోవాలని వాటిని సమర్ధించడం జరుగుతుంది.

పూజా సామాగ్రి లేకపోతే అన్నింటిని ధ్యానరూపంలో మానసిక స్థాయిలో చేయవచ్చు. ఏ విధంగా పెద్దపెద్ద యజ్ఞాలు చిన్న చిన్న దీపయజ్ఞాలుగా కుదించబడ్డాయో అదేవిధంగా కర్మకాండ సహిత పూజ - ఉపచారాన్ని భావనా స్థాయిలో మానసిక కల్పనల ఆధారంగా చేయవచ్చు. రోడ్డుమీద నడుస్తూ పనులు చేసుకుంటూ, పడుకొని కూడా గాయత్రీ ఉపాసన చేసే సాంప్రదాయం ఉన్నది. అయితే అదంతా భావ - సంవేదనా పూర్వకంగా ఉండాలి తప్ప కేవలం కల్పనలు చేయడంతో సరిపోదు.

గాయత్రీ అనుష్ఠానాల విధానం కూడా ఉన్నది. 9 రోజులలో 24 వేల జప విధానం ఉన్నది. చైత్ర, అశ్వినీ నవ రాత్రులలో ఈ అనుష్ఠానం చేస్తారు. కానీ సౌకర్యాన్ని బట్టి ఎప్పుడైనా చేయవచ్చు. ప్రతిరోజు 27 మాలల జపం చేయాలి. చివరలో యజ్ఞం, అగ్నిహోత్రం చేసే విధానం ఉన్నది. లక్షాపాతికవేలు అనుష్ఠానం 40 రోజులలో పూర్తవుతుంది. ఇందులో ప్రతిరోజు 31 మాలలు చేయాలి. ఇందుకోసం పూర్ణిమను ప్రారంభంగాను లేక అంతిమంగాను నిర్ణయించుకోవచ్చు. అన్నిటికంటే పెద్ద అనుష్ఠానం 24 లక్షల జపానిది అవుతుంది. ఇది ఒక సంవత్సరంలో పూర్తి చేయాలి.



# 15. యుగతీర్థంలో సాధన - విశేష మహత్యం

శాంతికుంజ్ ఒకసంస్కరించబడిన తపోభూమి. అక్కడ ఇంతవరకు కోట్లాది గాయత్రీమంత్ర అనుష్ఠానాలు జరిగాయి. నిత్యమూ లక్షలకంటె అధిక జపం జరిగి నవ కుండీ యజ్ఞశాలలో సాధకుల ద్వారా ఆహుతులు ఇవ్వబడతాయి. ఇది బ్రహ్మర్షి విశ్వామిత్రుని తపఃస్థలి కూడా. పరమపావని గంగానదీ తీరాన హిమాలయాల హృదయం అయిన ఉత్తరాఖండద్వారం వద్ద ఇది ఉన్నది. ఈ కారణంగానే దీనిని సిద్ధాశ్రమమని, యుగతీర్థమని అనడం జరుగుతోంది. ఈ కల్పవృక్ష నీడలో సాధన చేసే సాధకులు తమ మనోవాంఛిత కోరికలను తీర్చుకోవడమేకాక, యధాశక్తి మనోబలాన్ని, ఆత్మబలాన్ని కూడా పొంది తిరిగి వెళతారు.

శాంతికుంజ్ తీర్థ గౌరవం మరియు స్థాన విశేషతను అనుభవిస్తూ ఉపాసకుల సంఖ్య బాగా పెరిగినపుడు, పరిమిత ఆకార ఆశ్రమంలో సాధికుల అవసరాలకు అనుగుణంగా అతి సంక్షిప్త అయిదురోజుల అనుష్ఠాన విధానము కూడా అవలంభించబడుతుంది. ఇందులో అయిదురోజులలో కేవలం 108 మాలల జపం చేస్తే సరిపోతుంది. కొంతమంది సాధకులు పని ఒత్తిడి అధికంగా కలవారు కూడా ఉంటారు. వారికోసం కూడా శాంతికుంజ్ ఈ అయిదురోజుల అనుష్ఠాన వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే ఇది ఆపత్కాల తక్కువ

స్థాయి వ్యవస్థ మాత్రమే.

పని ఒత్తిడి లేని వారికి 24 వేల జప పరంపరాగత అనుష్ఠానమే యోగ్యమైనది. ఇంతసమయం శాంతి కుంజ్ వాతావరణంలో గడిపితే అది అధిక ఫలప్రదంగా మరియు ప్రభావవంతంగా ఉంటుంది. ఈ సమయంలో ప్రవచనాలతో కూడిన సత్సంగ ప్రయోజనం కూడా లభిస్తుంది. దీనిని జీవనకళ శిక్షణ మరియు అత్యున్నత జీవనయాత్ర లక్ష్యంతో కూడిన మార్గదర్శనం అని చెప్పవచ్చు. ఎంతోమందికి హరిద్వార్, ఋషికేష్, లక్ష్మణ్‌ఝులా, కనఖల్ మొదలైన వాటిని చూడాలని ఉంటుంది. ఆ అవకాశం తొమ్మిదిరోజుల సంకల్పం తీసుకొని అనుష్ఠాన - ప్రక్రియలో ప్రవేశించిన వారికి లభిస్తుంది. 40 రోజులలో లక్షాపాతికవేల అనుష్ఠానం చేయాలనుకున్నవారు ఇంటివద్దనే ఉండి చేయాలి. ఎందుకంటే శాంతికుంజ్‌లో అంత దీర్ఘకాలం ఉండే అవకాశం లభించడం ఏ విధంగా చూసిన కష్టం.

21 వ శతాబ్దంలో ఒక లక్ష ప్రజ్ఞా-సంస్థలను ఏర్పాటు చేయడం మరియు ఒకకోటి మంది వ్యక్తుల భాగస్వామ్యం కావాలని నిర్ధారించడం జరిగింది. అందుకోసం కూడా భావనాశీలురైన వారు ఎంతో నేర్చుకోవాలి. శక్తిని సమీకరించుకోవాలి. ఈ విషయాన్ని ఎక్కువగా తెలుసుకొని, తెలియజేయాలని తొమ్మిది రోజుల సమయాన్ని కేటాయించి శాంతికుంజ్‌లో ప్రేరణను, దక్షతను, శక్తిని పొందవలసిన అవసరం



ఉన్నది. ఏ మాత్రం అవకాశం ఉన్నవారంతా ప్రతినెలా 1 నుండి 9, 11 నుండి 19 మరియు 21 నుండి 29 తేదీలలోని నిరంతరం జరిగే అనుష్ఠాన కార్యక్రమాలను వినియోగించుకోవాలి. కాని అయిదురోజుల సత్రాలకు రావాలనుకునేవారికీ 1 నుండి 5, 7 నుండి 11, 13 నుండి 17, 19 నుండి 23 మరియు 25 నుండి 29 తేదీలుగా నిర్ధారించబడ్డాయి. ఈ రెండూ నిరంతరం జరుగుతూ ఉంటాయి. ఎవరికి ఏవిధమైన సౌకర్యం ఉంటే, వారు ఆవిధంగా పరిచయం తో కూడిన నివేదనా పత్రాన్ని పంపి సమయానికి ముందే అనుమతి పత్రాలను పొందాలి. అనుమతి పత్రం పొందని వారికి స్థానం లభిస్తుందని గ్యారంటీలేదు. నిరక్షరాస్యులు, అంటువ్యాధులు, రోగగ్రస్తులకు ప్రవేశంలేదు.

పురుషుల లాగే మహిళలు కూడా సాధనా శిబిరాలకు శాంతికుంజ్ రావచ్చు. అయితే చిన్నపిల్లలను తీసుకురావడానికి ధర్మశాలల స్థాయి వ్యవస్థ ఇక్కడలేదు. సాధన, శిక్షణ మరియు సలహాల సంప్రదింపులతోనే సమయం సరిపోతుంది. చిన్నపిల్లలను గురించి పట్టించుకోవడం సాధ్యపడదు. కాబట్టి కొంతసమయం నిర్విఘ్నంగా ఇక్కడ ఉండి సాధన చేసి ఇక్కడ వాతావరణ లాభాన్ని పొందగలిగే వారే రావాలి. క్రమశిక్షణ వ్యవస్థను చెడగొట్టకూడదు.

## 16. సంస్కారాల సులభ వ్యవస్థ

శాంతికుంజ్‌లో యజ్ఞోపవీత సంస్కారం, వివాహ సంస్కారాలు చేయించుకునే మంచి వ్యవస్థ కూడా ఉన్నది. ఇందులో ఆడంబరాన్ని ఎక్కువగా చూస్తు ఉంటాము. ఖరీదైన ఆచారాలు, సాంప్రదాయాలకు కూడా ఆచరించాలి. ఇందువలన వాటిని ఉపేక్షిస్తూ ఉంటారు. శాంతికుంజ్‌లో ఇదంతా ఎటువంటి ఖర్చులేకుండా జరుగుతుంది. యజ్ఞోపవిత ధారణతో కలిసిఉన్న గాయత్రీ మంత్ర అవధారణను ఈ పుణ్యభూమిలో చేయించుకోవాలని పరిజనుల కుటుంబాలు తాపత్రయ పడుతుంటాయి.

ఖర్చుతో కూడిన పెళ్ళిళ్ళు మనలను దరిద్రంగా, అవినీతి పరులుగా చేస్తాయనేది స్పష్టం. కట్నం, నగలు లేని పెళ్ళిళ్ళు దాదాపు ప్రాంతీయ పరిస్థితులను విరోధించి చేయలేము. ఇందువలన దీర్ఘకాలంనుండి జరుగుతున్న నవకుండీ యజ్ఞశాల యొక్క దైవీ ప్రభావాన్ని అనుభవిస్తూ సంస్కారాన్ని చేయించుకోవడానికి గాయత్రీ మాత సంస్కారాలతో ప్రాణశక్తిని పొందిన ఈ స్థానమే అధిక యోగ్యమైనదని భావించబడుతుంది. ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ఇలాంటి వివాహాలు ఇక్కడ జరుగుతుంటాయి.



సాధనకోసం, ముఖ్యంగా గాయత్రీ ఉపాసన శాంతికుంజ్‌లో చేయడం బంగారం మరియు సుగంధాన్ని మిశ్రితం చేయడమే.

ఈ భూమిలో ఉండి సాధన చేయడం ఎందుకు గొప్పదంటే దానితో పాటు యుగసంధి మహాపురశ్చరణ యొక్క ప్రచార ప్రక్రియకూడా అనాయాసంగా జోడింపబడుతుంది. ప్రతిభ కూడా సంస్కరింపబడుతుంది. తద్వారా రాబోయే శతాబ్దంలో మహామానవుల స్థాయి భూమికను పోషించే యోగ్యత లభిస్తుంది. ఇది యుగశక్తి గాయత్రి, మిషన్ నిర్వాహకులకు ఇచ్చిన భరోసా.

-------------------

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 14

## ఆదిశక్తి గాయత్రీ - సమర్ధ సాధన

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి,** మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)

2.ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)

3.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)

4.యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)

5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)

6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)

7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)

8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)

9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)

10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)

11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)

12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)

13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)

14. ఆదిశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)

15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)

16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)

17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)

18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)

19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)

20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)